Andhra prabha Dt 26/11/17.



# మెట్రో రైలు ఛార్జీలు

# కనిష్టం రూ. 10

# గరిష్టం రూ. 60

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రజలకు మధురానుభూతి కల్పించే విధంగా రూపుదిద్దుకున్న మెట్రోరైల్ ఛార్జీలను శనివారం ఎల్ అండ్ టీ మెట్రోరైల్ సంస్థ ఖరారు చేసింది. నిబంధనల ప్రకారం ప్రాజెక్టును డెవలప్ చేసిన సంస్థకే ఛార్జీలను ఖరారు చేస్తుంది. ఈ మేరకు ఛార్జీలపై ప్రభుత్వంతో పలుమార్లు చర్చించిన మీదట అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని టిక్కెట్ ధరలను నిర్ణయించింది. ప్రతి రెండు స్టేషన్లకు ఒక్కొక్క రేటు చొప్పున టిక్కెట్ ధరలను ఖరారు చేసింది. మొత్తం నాగోల్ నుంచి మియాపూర్ వరకు 30 కిలోమీటర్ల వరకు నడిచే మెట్రోరైల్ కనిష్ఠఛార్జీ 10 రూపాయలు కాగా గరిష్ఠఛార్జీని రూ. 60లుగా నిర్ణయించారు. ఈ ఛార్జీలను మొదటి రెండు ➪ 2వ పేజీలో...

| |
|---|
| మొదటి రెండు స్టేషన్ల వరకు రూ.10 |
| 2 నుంచి 4 = 15 |
| 4 నుంచి 6 = 25 |
| 6 నుంచి 8 = 30 |
| 8 నుంచి 10 = 35 |
| 10 నుంచి 14 = 40 |
| 14 నుంచి 18 = 45 |
| 18 నుంచి 22 = 50 |
| 22 నుంచి 26 = 55 |
| ఆఖరి స్టేషన్‌కు = 60 |



# గాల్లో తేలినట్టుంది...

- మెట్రో ప్రయాణం ఎంతో సౌకర్యంగా ఉంది
- ఇదో మరుపురాని అనుభూతి : ప్రజాప్రతినిధులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మెట్రోరైలులో ప్రయాణిస్తుంటే గాలిలో తేలినట్లుగా ఉందని నగరానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. నాగోల్ నుంచి మెట్టుగూడా వరకు మంత్రి కేటీఆర్‌తో ప్రయాణించిన అనంతరం వారి అనుభవనాలను మీడియాతో పంచుకున్నారు. ప్రస్తుతం నగరంలో ప్రయాణించాలంటే అడుగడుగునా ట్రాఫిక్, పొగ కాలుష్యం వంటి అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. అలాగే పదినిమిషాల్లో గమ్యస్థానానికి చేరుకోవాల్సిన సమయంలోనూ ట్రాఫిక్ రద్దీ కారణంగా అరగంట, కొన్ని సందర్భాల్లో అయితే గంట పాటు ఆలస్యమవుతోందన్నారు. కానీ మెట్రోలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా హాయిగా, ఉల్లాసంగా చేరుకునే అవకాశం రావడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యేలు జి.సాయన్న, మాగంటి గోపీనాథ్, రాంచంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు ప్రభాకర్ తదితరులు వ్యాఖ్యానించారు. మెట్రోలో ప్రయాణించే వారికి ఒక మధురానిభూతికి లోనవ్వడం ఖాయమన్నారు. మెట్రోరాకతో నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తీరనున్నాయన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.



# మెట్రో రైలు ఛార్జీలు

# కనిష్టం రూ. 10

# గరిష్టం రూ. 60

(మొదటి పేజీ తరువాయి)

స్టేషన్లకుగానూ 10 రూపాయల చొప్పున వసూలు చేస్తారు. రెండు నుంచి నాలుగు స్టేషన్లకు వరకు రూ. 15, నాలుగు నుంచి ఆరు స్టేషన్ల వరకు రూ. 25, ఆరు నుంచి ఎనిమిది స్టేషన్లకు రూ.30, ఎనిమిది నుంచి పది స్టేషన్లకు రూ.35, పది నుంచి పధ్నాలుగు స్టేషన్లకుగానూ రూ.40, పద్నాలుగు నుంచి పద్దెనిమిది స్టేషన్ల వరకు రూ.45, పద్దెనిమిది నుంచి ఇరవై రెండు స్టేషన్లకు రూ.50, ఇరవై రెండు నుంచి ఇరవై ఆరు స్టేషన్లకు రూ. 55 చొప్పున వసూలు చేస్తారు. కాగా 26వ స్టేషన్ తర్వాత నుంచి రూ.60లు చొప్పున టిక్కెట్ ధరను ఖరారు చేసింది.